Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 98

పేజీలు - 8 వెల- రూ 5:00


తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 28, సెప్టెంబర్-2023

## పరీక్షలు రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ



4లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## వైద్య సేవలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌స్థానం



- మనోహరాబాద్‌లో పీహెచ్‌సీ ప్రారంభించడం చాలా సంతోషం
- సిఎం కెసిఆర్ కృషితోనే ఈవన్నీ సాధ్యం : తన్నీరు హరీశ్‌రావు

మెదక్,సెప్టెంబర్27 : మనోహరాబాద్‌లో పీహెచ్‌సీ ప్రారంభోత్సవం చేసుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం మెదక్ జిల్లా తూప్రాన్ పర్యటనలో భాగంగా మనోహరాబాద్‌లో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ హేమలత, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 3లో..





### నవంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ మొదటి వారంలో

# ఎన్నికల ప్రకటన?

- తెలంగాణ తో పాటు రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ మిజోరాం అసెంబ్లీ ఎన్నికలు



(సిహెచ్ వి ప్రభాకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్)

హైదరాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా మంటలు) : వచ్చే మూడునెలల్లో కాలపరిమితి పూర్తి కానున్న 5 రాష్ట్రాల శాసనసభలకు, ఎన్నికల తేదీలను ప్రకటిస్తూ, అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల కమీషన్ ప్రకటన జారీ చేయవచ్చని సమాచారం అందు తుంది. 2023 నవంబర్-డిసెంబర్లో ఎన్నికలు జరిగిన తెలంగాణ, రాజస్తాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మిజోరాం రాష్ట్రాలకు మళ్ళీ నవంబర్, డిసెంబర్ 2023 లో ఎన్నికలు జరపాలని ఎన్నికల కమీషన్ ఆలోచిస్తుందని సమాచారం. తెలంగాణ, రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, మిజోరం రాష్ట్రా లలో పోయిన సారి, 2018, అక్టోబర్ 6 న ఎన్నికల కమీషన్ ప్రకటన విడుదల చేస్తూ, నవంబర్ 2 న నోటిఫికేషన్ ఇచ్చి, మధ్యప్రదేశ్ లోని 230 సీట్లకు నవంబర్ 28 న పోలింగ్ నిర్వహించింది. అలాగే తెలంగాణ, రాజస్తాన్ లో డిసెంబర్ 7 న పోలింగ్ నిర్వహించారు. ఛత్తీస్ ఘడ్ లో 90 సీట్లకు నవంబర్ 12 న మొదటి దశలో 18 సీట్లకు, మిగతా 72 సీట్లకు నవంబర్ 20 న పోలింగ్ జరిగినది. మిజోరం లోని సీట్లకు, నవంబర్ 28న ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల తేదీలను మిగతా 3లో..

## పంజాబ్ రైతుల పోరుబాట



హైదరాబాద్ సెప్టెంబర్ 27 పంజాబ్ రైతులు లో మరో సారి రోడెక్కనున్నారు. సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజల పాటు రైల్ రోకో కు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. రుణమాఫీతో పాటు, ఇటీవలి వరదల్లో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని, ఎంఎస్‌పీకి చట్టబద్ధ హామీ కల్పించాలన్న మూడు ముఖ్యమైన డిమాండ్లతో మళ్లీ 19 రైతు సంఘాలలు ఏకమై ఆందోళనకు సిద్ధమయ్యాయ. మిగతా 3లో..

## సింగరేణి ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకున్న కెసిఆర్

### ఉద్యోగలు సంక్షేమం లక్ష్యంగా కృషి: కవిత

### కవితతో ఎన్నారై బృందం భేటీ

హైదరాబాద్,సెప్టంబర్27 : సీఎం కేసీఆర్ సింగరేణి సంస్థకి ప్రక్షపాతి అని, ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించి నిర్వీర్యం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను అడ్డుకున్నారని గుర్తు చేశారు. సింగరేణ సంస్థ లాభాల్లో 32 శాతం వాటాను కార్మికులకు పంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బుధవారం టీబీజీకేఎస్ సంఘం నాయకులు కవితను హైదరాబాద్‌లో కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సింగరేణి కార్మికులను సీఎం కేసీఆర్ ఎప్పుడూ మరచిపోబోరని తెలిపారు. అవకాశం ఉన్న ప్రతిసారి కార్మికులకు ప్రయోజనాలు కల్పిస్తున్నారని చెప్పారు. కార్మికులకు అత్యధిక బోనస్ ప్రకటించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, 2014లో 18 శాతం బోనస్ ఉండగా..2022 నాటికి 30 శాతానికి పెంచామని, ఈ సారి 32 శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## దేశంలో ఉత్తమ స్మార్ట్ సిటీల ఎంపిక

బెస్ట్ స్మార్ట్ సిటీగా ఇండోర్..

సూరత్‌కు రెండో స్థానం

3లో..

## కర్నాటకలో కావేరీ కాక ముదిరిన జల వివాదం

2లో..

## దిక్కుమాలిన కాంగ్రెస్ మనకొద్దు



### డబుల్ ఇళ్ల ప్రారంభంలో మంత్రి కెటిఆర్


రాజన్నసిరిసిల్ల,సెప్టంబర్27 : దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ మనకొద్దని అంటూ..కాంగ్రెస్ పార్టీపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. దుయ్యబట్టారు. గంభీరావుపేటలో డబుల్ బెడ్రూం ఇళ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. గంభీరావుపేట మండలం లోని నర్మాల, కోళ్ళమద్ది, లింగన్నపేట మరియు గంభీరావుపేటలకు సంబంధించిన డబుల్ బెడ్రూం ఇళ్లను మిగతా 3లో..

## 'డిసీజ్ ఎక్స్'..ఇది కోవిడ్ కన్నా డేంజర్

- ఈ డిసీజ్ ఎక్స్ ఒకరి నుండి మరొకరికి అంటువ్యాధి
- కరోనా కంటే 'డిసీజ్ ఎక్స్'- అత్యంత ప్రమాదకరం
- రాబోయే రోజుల్లో ప్రపంచ మానవాళి గడ్డు పరిస్థితులే

లండన్‌కి చెందిన ఆరోగ్య నిపుణురాలు కేట్ బిన్ ఆందోళన

- 'డిసీజ్ ఎక్స్'తదుపరి మహమ్మారి కావచ్చని హెచ్చరిక



లండన్, సెప్టెంబర్27 : కరోనా వైరస్ మానవాళిని ఏ స్థాయిలో వణికించిందో ప్రపంచం ఇప్పటికే చూసింది. కోట్లాది మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే కరోనా కంటే 'డిసీజ్ ఎక్స్'- అత్యంత ప్రమాదకరమైందని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. 'డిసీజ్ ఎక్స్'తదుపరి మహమ్మారి కావచ్చని..ఇది ఐదు కోట్ల మందిని చంపేస్తుందని చైనా వైరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. దాంతో, రాబోయే రోజుల్లో ప్రపంచ మానవాళి గడ్డు పరిస్థితులనే ఎదుర్కొవాల్సి మిగతా 3లో..

## కేజ్రీవాల్‌కు బిగ్‌షాక్



- సీఎం నివాస పునరుద్ధరణ కేసులో కీలకమలుపు
- సీబీఐ దర్యాప్తుకు హోంశాఖ అనుమతి వివరాలు 3లో..

## గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ నిర్వహించాల్సిందే

- గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ నిర్వహించాల్సిందే
- టీఎస్‌పీఎస్సీ అప్పీలును కొట్టివేసిన హైకోర్టు ధర్మాసనం వివరాలు 3లో..

## నా పేరు మీద సొంతిల్లు లేదు

దేశప్రజల కోసం నాలుగు కోట్ల ఇళ్ల నిర్మాణం

ఇళ్లను నిర్మించినందుకు సంతృప్తినిచ్చింది

చోటాఉదయ్‌పూర్ బహిరంగ సభలో మోడీ

వివరాలు 3లో..

## తెలంగాణ స్వర్ణ యుగకర్త ప్రజలు మెచ్చిన పాలకుడు కేసిఆర్



### -సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్



(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి సెప్టెంబర్ 27 (ప్రజా మంటలు) : ప్రజలకు ఏది అవసరమో గుర్తెరిగి తదనుగుణంగా పరిపాలన అందించడమే లక్ష్యంగా, రాష్ట్ర ప్రజల సర్వతోముఖ వికాసానికి నిరంతరం పాటుపడుతున్న ఆదర్శ ముఖ్యమంత్రి కేసిఆర్ అని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ శ్లాఘించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా మారిన తెలంగాణా ప్రాంతాన్ని 9యేండ్ల లోనే స్వర్ణ యుగంగా మలచిన గొప్ప దార్శనికుడు సీఎం కేసీఆర్ అని ఆయనసారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి లా నిలిచిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదట మండలం లోని రాయపట్నం లో 40 లక్షల తో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ డ్రైనేజ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కమలాపూర్ లో ఒక కోటి 90 లక్షల సిడిపి, ఎస్డిఎఫ్,నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపన, ప్రారంభోత్సవాలు జరిపారు. పెద్ద నక్కపేట, దుబ్బల గూడెం, కోసునూర్ పల్లే, తీగల ధర్మారం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల భాగంగా దాదాపు 6 కోట్లతో నిర్మించిన మున్నూరు కాపు సంఘం భవనాలు, సిసి రోడ్లు, నూతన సచివాలయం (గ్రామ పంచాయతీ భవనం) ప్రారంభించి, శంకుస్థాపనలు గావించారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ,, ప్రజలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎల్లవేళలా ముందుంటుందని దానిలో బాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత శ్రద్ధతో చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా గ్రామాల పరిస్థితి పూర్తిగా మారి కనీస సౌకర్యాలు అందుబాటు లోకి వచ్చాయన్నారు. ఇక ధర్మపురి నియోజక వర్గంలోని అనేక గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని తెలిపారు. రానున్న కాలంలో మంచి ప్రభుత్వాన్ని మిగతా 3లో..

## ప్రజానాడి



## నేడు గణేశ్ నిమజ్జనం శోభాయాత్ర

భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

శోభాయాత్ర కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



# కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలం

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ,సెప్టెంబర్27 : సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగం లాంటిదని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారికి బాసటగా నిలిచిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వంఅన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు.మన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు.

# కర్నాటకలో హామీలు అమలు ఏవీ

## కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మొద్దు

## మంత్రి వేముల ప్రశాంతరెడ్డి



నిజామాబాద్,సెప్టెంబర్27 : కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు అవే హామీలను తెలంగాణలో ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికలు సమీపించిన తరుణంలో ఆచరణయోగ్యంకాని హామీలిస్తున్న కాంగ్రెస్ నేతలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యిందని, బీడు భూములకు సాగునీరు అందిందని అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారన్నారు. అందరి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని, ఇందుకు తనను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదని అన్నారు. జాతీయ పార్టీలకు జాతీయ విధివిధానాలు లేవని, రాష్ట్రానికో విధానాన్ని అమలు చేస్తూ చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. లేవలేని స్థితిలో బీజేపీ ఉందని, ఆ పార్టీకి నాలుగైదు సీట్లు కూడా రావని అన్నారు. వచ్చిరాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆగం చేస్తున్నదని, ఆ పార్టీకి ఓటు వేసి ఆగం కావొద్దన్నారు. తుక్కుగూడ సభలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఏ మేరకు అమలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యే



యాదాద్రి,సెప్టెంబర్27 : తెలంగాణలో రైతులకు అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతును రాజును చేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. దేశానికే అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. ఇది కేసీఆర్ దక్షతకు నిదర్శమన్నారు. రైతులకు రెండు దఫాలుగా రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్‌లో కార్యకర్తల మోహం కూడా తెలియని నాయకులు ఓట్ల కోసం తిరుగుతున్నారని విమర్శించారు. ఇక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ హామీలతో మోసం

## పేదలకు గూడు కల్పించేందుకు డబుల్ ఇళ్లు

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్,సెప్టెంబర్27 : కాంగ్రెస్ ఇస్తున్న గ్యారెంటీ హామీలకు వారంటీ ఏమీ లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారెంటీ హామీలంటూ ఆ పార్టీ నేతలు చెబుతున్న మాయ మాటలకు మోసపోవద్దని సూచించారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్‌కు పేదలు గుర్తొచ్చారని విమర్శించారు. 60 ఏళ్ల పాలనలో ఇలాంటి గ్యారెంటీ హామీలకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.పొరుగున్న ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన కర్ణాటకలోనూ తెలంగాణ లాంటి పథకాలను లేవని స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేళ్లలోనే అద్భుత పాలన అందిస్తున్న కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇళ్లతో పేదలకు గూడు కల్పించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు సాధ్యమని స్పష్టం చేశారు. పేదలకు గూడు కల్పన కోసం నియోజకవర్గంలో ఇప్పటికే నిధులు వెచ్చించినట్లు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. ఈ గృహలక్ష్మి సాయానికి కూడా మరో రూ.500 కోట్ల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. గ్యారెంటీ కార్డులంటూ కొంతమంది వస్తున్నారని విమర్శించారు. వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ 58, 59 జీవోలను, డబుల్ బెడ్‌రూం ఇళ్లను, గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని వివరించారు.

# కర్నాటకలో కావేరీ కాక ముదిరిన జల వివాదం

బెంగళూరు,సెప్టెంబర్ 27 : తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరీ జలాల వివాదం ముదురుతోంది. తమిళనాడుకు కావేరీ జలాల విడుదలను వ్యతిరేకిస్తూ కర్ణాటక జల సంరక్షణ సమితి బెంగళూరు నగర బంద్ కార్యక్రమం చేపట్టింది. కురుబురు శాంతకుమార్ నేతృత్వంలో జరిగిన ఈ బంద్‌లో రాష్ట్రానికి చెందిన రైతు, ఇతర సంఘాలు పాల్గొన్నాయి. తమిళనాడుకు కావేరీ జలాలను విడుదల చేయొద్దని, కరువు కాలంలో పరిస్థితులను అంచనా వేయడానికి ఈసీ వంటి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని, మేకదాతు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టును అమలు చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సుమారు 1000 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రభుత్వం మూడు రోజుల్లోగా ఓ నిర్ణయాన్ని ప్రకటించాలని శాంత కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నగరంలోని సాధారణ జనజీవనంపై బంద్ ప్రభావం పడింది. నగరంలోని విద్యాసంస్థలు, దుకాణాలు మూతపడ్డాయి. సెప్టెంబర్ 13 నుంచి 15 రోజుల పాటు తమిళనాడుకు రోజుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ(సీడబ్ల్యూఎంఏ) కర్ణాటక ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంలో కలుగజేసుకొనేందుకు ఈనెల 21న సుప్రీంకోర్టు తిరస్కరించింది.

# బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకి గవర్నర్ తమిళి

## కరీంనగర్‌లో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో మంత్రి గంగుల

కరీంనగర్,సెప్టెంబర్27 :గవర్నర్ తమిళిసై బడు, బలహీన వర్గాల వ్యతిరేకి అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేసిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణ, బీసీ వర్గానికి చెందిన దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను తిరస్కరించడం పట్ల మంత్రి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం కరీంనగర్‌లో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో మంత్రి గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గవర్నర్ తమిళసై బడుగు, వర్గాల గురించి అనుసరిస్తున్న విధానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గవర్నర్ తీరుతో బడుగు బలహీన వర్గాలు చాలా హర్ట్ అయ్యారని, ఇప్పటికైనా గవర్నర్ రాజకీయాలు చేయకుండా వారి ప్రతిపాదనలు ఆమోదించాల న్నారు. పౌర సరఫరాల విషయంలో కేవైసీ గురించి మాట్లాడుతూ.. ఈ నెల 30 వరకు గడువు ఇచ్చారని అన్నారు. పదేళ్లకోసారి ఆధార్ కార్డ్ అప్ డేట్ చేస్తారని, ఈ విషయంలో ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపునా లేఖ రాసామని, మంత్రి స్పందన ఎలా ఉంటుందో చూసిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎవరు ఆందోళన చెందనవసరం లేదని స్పష్టం చేశారు. అది ఆమె భావజాలమా అని ప్రశ్నించారు. గరవర్నర్ పోస్టుకు తనను నామినేట్ చేసింది బీజేపీయే కదా అని, అప్పుడు ఆమె నేపథ్యం



చూడ లేదు కదా అని అన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం

## : పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం,సెప్టెంబర్27 : మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పై గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ నాయక్, రాములు నాయక్, మేయర్ నీరజ, పోలీసు కమిషనర్ విష్ణు వారియర్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొరేపల్లి శ్వేత, ఃఅ సంఘం నాయకులు తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనతరం తెలంగాణ ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అక్కడ కొండా చిత్రపటానికి వారు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్బంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ..



స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఅర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, బొమ్మ రాజేశ్వరరావు, పగడాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ



## మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,సెప్టెంబర్27 : తెలంగాణ గర్వించే గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో, పద్మశాలీ సంఘం నిర్వహించిన జయంతి వేడుకల్లో బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా పలు పార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశాని ఆయన సేవలను కొనియాడారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారని, తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నదని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకున్నామని పేర్కొన్నారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో ప్రభుత్వం అవార్డులను అందజేస్తున్నదని తెలిపారు. త్వరలో స్థల పరిశీలన అనంతరం పట్టణంలో ఆ మహనీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్స్ ప్రియాంక, వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పేరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, జడ్పీటీసీ జీడి భిక్షం, బీసీ సంఘం నాయకులు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్,సెప్టెంబర్27 : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని రిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాజీ మంత్రి, తెలంగాణ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన ఎంతో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు. ఆమహనీయుడి సేవలు తెలంగాణకే గర్వకార ణమని మంత్రి సత్యవతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్



పర్సన్ కుమారి అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బలరాం నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ఎర్రయ్య, ఆర్‌సీవో రాజ్యలక్ష్మి, ఈఈ హేమలత, డీసీహెచ్ఎస్ వెంకట్ రాములు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# మణిపూర్ బాధితులను పరామర్శించేందుకు మోడీకి సమయం లేదు

## మణిపూర్‌లో బాధలు మోడీకి పట్టకపోవటం బాధాకరం : జైరాం రమేష్

న్యూఢిల్లీ,సెప్టెంబర్27 : ప్రధాని మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. నాలుగు నెలలుగా అల్లర్లతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ పర్యటించేందుకు మోదీకి సమయం దొరకడం లేదంటూ విమర్శించారు. మణి పూర్‌లో నెలకొన్న కల్లోల పరిస్థితులను పరిశీలించేందుకు మోదీకి ఒక్క రోజు సమయం కూడా ఎందుకు దొరకడం లేదో తనకు అర్థం కావడం లేదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్న ప్రధాని మణిపూర్‌లో పర్యటించకపోవడం బాధాకరమన్నారు.ఆయనమణిపూర్ రాష్ట్రాన్ని విడిచిపెట్టారని..అధికారంలోకి రావడానికి మాత్రమే ఆరాటపడుతున్నా రంటూ విమర్శలు గుప్పించారు. కాగా, కుకీ, మెయిటీ కమ్యూనిటీల మధ్య నెలకొన్న ఘర్షణలతో దాదాపు నాలుగు నెలలుగా మణిపూర్ అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈఏడాది జూలైలో ఆచూకీ లేకు ండా పోయిన మైతీ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు చనిపోయినట్లు తాజాగా వెల్లడైంది. సాయుధ మూకల చేతిలో వారు హత్యకు గురైనట్లు తేలింది. వారి మృతదే హాల ఫొటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. దీంతో రాష్ట్రంలో ఒక్కసారిగా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఈ ఘటనకు నిరసనగా వందలాది విద్యార్థులు నిరసన చేపట్టారు. తాజా పరిస్థి తుల నేపథ్యంలో మంగళవారం నుంచి రాష్ట్రంలో ఇం టర్నెట్ సేవలు మరో ఐదు రోజుల పాటు నిలిపి వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# మాకు అధికార దాహం లేదు : చీఫ్ దేవెగౌడ



బెంగళూర్,సెప్టెంబర్27 : 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీతో తమ పార్టీ పొత్తుపై జేడీ(ఎస్) చీఫ్ దేవెగౌడ బుధవారం స్పందించారు. తమ పార్టీకి అధికార దాహం లేదని, కర్నాటకలో రాజకీయ పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కూలంకషంగా వివరించానని చెప్పారు. తాము అధికార దాహంతో వ్యవహరించే రాజకీయ నేతలం కాదని, తాను ఇంతవరకూ ప్రధాని నరేంద్ర మోదీని కలవలేదని, గత పదేండ్లలో తొలిసారిగా కర్నాటక రాజకీయాల గురించి తాను అమిత్ షాతో చర్చించానని దేవెగౌడ చెప్పుకొచ్చారు. నూతన పొత్తుపై పార్టీల్లో విభేదాలు వ్యక్తమవుతున్నాయనే వార్తల నడుమ జేడీ(ఎస్) చీఫ్ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది. బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తూ ఇద్దరు జేడీ(ఎస్) నేతలు ఇప్పటికే రాజీనామా చేయగా, పలువురు ముస్లిం నేతలు పార్టీని వీడతామని హెచ్చరిస్తున్నారు. మరోవైపు కర్నాటకలో కమలం కకావికలం కావడంతోనే జేడీ(ఎస్)తో బీజేపీ చేతులు కలిపిందని, ఇరు పార్టీలు ఒక్కటైనా లోక్‌సభ ఎన్నికల్లో కర్నాటకలో కాంగ్రెస్ సత్తా చాటుతుందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ నిర్వహించాల్సిందే

## గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ నిర్వహించాల్సిందే

## టీఎస్‌పీఎస్సీ అప్పీలును కొట్టివేసిన హైకోర్టు ధర్మాసనం

హైదరాబాద్,సెప్టంబర్27 : గ్రూప్-1 పరీక్ష రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్పీలుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు విచారణ చేపట్టి హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు సబబేనని స్పష్టం చేసింది. గ్రూప్1 కేసులో సింగిల్ జడ్జి తీర్పును సమర్థించిన హైకోర్టు డివిజన్ బెంచ్.. మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిందేనని కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బయోమెట్రిక్ పెట్టకపోవడానికి తగిన కారణాలను టీఎస్‌పీఎస్సీ చూపలేదని హైకోర్టు తెలిపింది. మొదటిసారి బయోమెట్రిక్ పెట్టి.. రెండోసారి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించింది. 8 నెలల్లో ఎందుకు నిర్ణయం మారిందని నిలదీసింది. రాజ్యాంగబద్ద సంస్థ ఇష్టానుసారం ఎలా వ్యవహరిస్తుందని అడిగింది. ఈ నేపథ్యంలో టీఎస్పీఎస్సీ అప్పీలును కొట్టివేస్తూ సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ.. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేస్తూ డివిజన్ ఇచ్చిన తీర్పుపై ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ స్పందించారు. నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ భరోసా కల్పించలేదని ఆయన ఆరోపించారు. గ్రూప్- 1 పరీక్షను టీఎస్‌పీఎస్సీ పారదర్శకంగా నిర్వహించలేదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీని రద్దు చేసి.. కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రూప్?-1 నిర్వహించాలని కోరారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేంతవరకు కాంగ్రెస్ పోరాటం సాగిస్తుందని హామీ ఇచ్చారు. మొదటిసారి పేపర్ లీకేజీతో గ్రూప్-1 పరీక్ష రద్దు అయిందని.. మళ్లీ రెండోసారి కూడా పారదర్శకంగా నిర్వహించక గందరగోళానికి గురి చేశారని కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ బోర్డుపై నమ్మకం లేక 50 వేల మంది రెండోసారి పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ లో అర్హత సాధించలేదని అభ్యర్థులు ఎవరూ కోర్టును ఆశ్రయించలేదన్నారు. బయోమెట్రిక్ లేకుండా పరీక్ష నిర్వహించారని.. అయినా టీఎస్‌పీఎస్సీ పట్టించుకోలేదని వాపోయారు. కేవలం యూత్‌కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్‌ను అభ్యర్థులు అప్రోచ్ అవ్వడంతోనే.. కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. తమ తరపున న్యాయవాది గిరిధర్ రావు పూర్తి ఆధారాలను అందజేశారని.. సింగిల్ జడ్జ్ వద్ద వాదనలు వినిపించడంతో ఏకీభవించి పరీక్షను రద్దు చేశారన్నారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన మాట్లాడాల్సి ఉన్న.. ఆ పని చేయలేదన్నారు. డివిజన్ బెంచ్‌కు అపీల్‌కు వెళ్లారు.. కానీ మూడోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించాలని హైకోర్టు సర్కారుకు ఆదేశించిందన్నారు. ఇప్పటికైనా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేసి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు.

# తెలంగాణ స్వర్ణ యుగకర్త ప్రజలు మెచ్చిన పాలకుడు కేసిఆర్

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకోవడం, మంచి నాయకులను రక్షించుకోవాలని కోరారు.కల్లిబొల్లి మాటలు చెప్పే వారి మాటలకు మోసపోకుండా ప్రజలు మరింతగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రజలు బాధ్యతాయుతంగా ఉండాలని, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల పాలనలో పడ్డ ఇబ్బందులు గుర్తెరిగి నడుచుకోవాలని హితువు పలికారు. ధర్మపురి లో ఏర్పాటు చేసిన నియోజవర్గ స్థాయి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యమంలో పాల్గొన్నారు. ముస్లిం కమ్యూనిటీకి తాము మంత్రిగా ఉంటూ సమకూర్చిన ప్రయోజనాలను వివరించారు.జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ బత్తిని అరుణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మెన్ అయ్యోరి రాజేష్, రైతు బంధు సమితి సభ్యులు సొల్ల భీమయ్య, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, అయా గ్రామాల సర్పంచులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ

**అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత**



**జగిత్యాల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ కోసం మంత్రి పదని త్యజించి చరిత్రలో నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాంప్లెక్స్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఆయన తెలంగాణ కు అందించిన సేవలను, త్యాగాలను గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక గా కొండా లక్ష్మణ్ బాపూజీ నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) దివాకర్, టీ బీసీ జేఏసీ, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సాయిబాబా, హౌజింగ్ ఏఈ రాజేశ్వర్, జిల్లా ట్రెజరీ అధికారిణి సోఫియా, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ జేఏసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రోత్సవాలు

**లంబోదరుడికి 108 రకాల నైవేద్యాలు**



**కోరుట్ల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని కోర్టు ఆవరణలో వినాయక నవరాత్రోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం 108 ప్రసాదాలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ఉత్సవ కమిటీ, కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. మహిళా న్యాయ వాదుల డాండియా నృత్యాలు, ఆటా, పాటలు అందరిని ఆకట్టుకుంటున్నాయి.

# ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**జమ్మికుంట సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 108వ జయంతి వేడుకలు జమ్మికుంట మండలంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వాతంత్ర సమరయోధులు తొలిదశ మలిదశ ఉద్యమ నాయకులు మాజీ మంత్రి మూడు తరాల ఉద్యమ నేత పోరాటాలనే ఉగ్గుపాలుగా జీవించిన వ్యక్తి తన ఇంటిని తెలంగాణ ఉద్యమం కోసం ధారపోసిన వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. తన ఆశయ సాధనలో బాపూజీ కలలుగన్న సామాజిక తెలంగాణ కోసం అందరం కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె గుణసాగర్, వొల్లాల శ్రీనివాస్, వడ్లకొండ రమేష్, గొడిశాల పరమేష్, బండి మల్లేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం



**కోరుట్ల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ఐలాపూర్ గ్రామంలో మామిడి గుట్ట మరియు పులిగుట్ట పరిధి గల విలువగల మట్టిని అక్రమంగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ కోట్ల విలువ గల మట్టిని తోడుతున్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కాపాడుకోక పోవడం చాలా సిగ్గుచేటు. ప్రభుత్వం కను సైగల్‌లో నడుస్తుందా లేక చూసి చూడనట్టు అధికారులు వదిలేస్తున్నారా. దీనిని తొందరగా పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్ మాట్లాడారు. లేనియెడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయబడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రశాంత్, కోరుట్ల మండల అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, కోరుట్ల ప్రధాన కార్యదర్శి బొల్లె అక్షయ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యం విడాలి

**17 వ రోజున అంగన్వాడీల వంటా వార్పు**

**ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్లతో చర్చించాలి**

**సిఐటియు రాష్ట్ర నాయకులు ముకుంద రెడ్డి**



**జగిత్యాల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి యూనియన్లతో చర్చించి సమనపనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ముకుంద రెడ్డి డిమాండ్ చేశారు. బుధ వారం కలెక్టరేట్ ఎదుట 17వ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉ ద్యోగులకు మద్దతు ప్రకటించారు. వంటా వార్పులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల సమ్మె నేటికి 17 వ రోజుకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చించాలని సమస్యను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం 26 వేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కో కన్వీనర్ ముదుగం రాజలింగం, అంగన్వాడీ టీచర్లు సరిత, స్వప్న, శారద, కళావతి, గంగజమున, జ్యోతి, సౌజన్య, మమత, రజిత, పద్మ లతోపాటు టీచర్లు, ఆయాలు ఉన్నారు.

# చిరస్మరణీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**జిల్లా ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పరితపించి తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాలలో కీలకపాత్ర వహించి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసినారన్నారు. దేశం కోసం, రాష్ట్రం కోసం ఆయన చేసిన త్యాగం, కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని వారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు, ఏఓ అమ ర్నాథ్, ఆర్.ఐ లు జానీమియా, వేణు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ఐ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గజల్ తిస్రగతి
## రదీఫ్ జీవితమున

మత్లా నేను నేను అన్నవంటే క్రాంతి
లేదు జీవితమున
నేను వారు వీరు అంటే శాంతి
దొరుకు జీవితమున

శని తలచి మునిగిపోకు మునిని
తలచి ఒడ్డు జేరు

వరిష్టత తో బ్రతుకుచుండు
ప్రశ్న యెరుగు జీవితమున

ఆసాంతం బద్ధకము ఆమంతం
ముంచునయ్య
బ్రతుకు రీతి ఉండనీకు
హాయిదొరుకు జీవితమున

భీరువునకు నైరాశ్యము
ధీరునికిని మనోబలము
బ్రతక వద్దు భారమవుతు
విలువ తరుగు జీవితమున
మక్తా.
ప్రపంచమే అద్భుతముగ
అమోఘముగ అగుపించును
ఆకర్షణ లొంగిపోకు బుద్ధినుండు
జీవితమున

రచన: రుద్రంగి కమల

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్**

**కొడుకు టిక్కెట్ మీద ఉన్న శ్రద్ధ కార్మికుల మీద లేదు**



**కోరుట్ల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** తమ కనీస హక్కులను కోరికలను తక్షణమే పరిష్కరించాలని చెప్పి గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికు లకు సంఘీభావంగా ఈరోజు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు నిరసన శిబిరం సందర్శించారు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు మాట్లాడుతూ.... మధ్యాహ్న భోజన కార్మికులు సరిగ వేతనాలు చెల్లించక వారి బిల్లులు సరిగా చెల్లించకపోవడం వల్ల అప్పులపాలై రోడ్డున పడుతున్నారనిపుస్తె లు తాకట్టు పెట్టి వండి పెడుతున్నారు అని అన్నారు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మధ్యాహ్న భోజన కార్మికునికి 14 నెలల కింద పెంచిన జీతం ఈరోజు వరకు చెల్లించలేదని ఒక్కో కార్మికునికి రాష్ట్ర ప్రభుత్వం 28 వేల రూపాయలు బాకీ పడిందని అన్నారు అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థుల బిల్లులు కూడా చెల్లించడం లేదని అన్నారు మధ్యాహ్న భోజన కార్మికుల కోసం నెలకు 18 వేల రూపాయల కనీస వేతనం ఇస్తూ గ్యాస్ తదితర నిత్యావసర సామాగ్రినంత కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని వారు చేస్తున్న న్యాయమైన డిమాండ్కు కృష్ణారావు మద్దతు తెలిపారు స్థానిక కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కొడుకు టిక్కెట్ మీద ఉన్న శ్రద్ధ కార్మికుల మీద చూపించడం లేదని కొడుకు టికెట్ కోసం ప్రగతిభవన్ చుట్టూ చక్కర్లు కొట్టిన విద్యాసాగర్ రావు కార్మికుల గురించి ఏ ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన పాపన పోలేదని నియోజక వర్గంలోని ఆశా కార్యకర్తలు అంగన్వాడీ ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి చూడాలని అప్పుడు తెలుస్తుంది మీ పరిపాలన అంటే ఏంటిదో అని జువ్వాడి కృష్ణారావు ఎద్దేవా చేశారు. వచ్చే ఐదవ తేదీలోగా అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల్ని గనుక పరిష్కరించని పక్షంలో నియోజకవర్గంలో ఈ మూడు రంగాలకు చెందిన ఉద్యోగులను కలుపుకొని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఇంటిని ముట్టడిస్తామని జువ్వాడ కృష్ణారావు అన్నారు.

# గౌడ గర్జనను విజయవంతం చేయాలి

**గౌడ లకు రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం.. వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం గౌడ జేఏసీ ఆధ్వర్యంలో "గౌడ గర్జన" వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జేఏసీ నాయకులు పృథ్వీరాజ్ గౌడ్, మార్క సునీల్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ కార్మికుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో అక్టోబర్ 1న, నిర్వహించే గౌడ గర్జన సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు గౌడ కులాన్ని మరిచి, వివిధ కులాలకు వివిధ సంక్షేమ పథకాలు ఇస్తూ ఎమ్మెల్యేలు, ఎంపీలుగా అవకాశాలు ఇస్తున్నాయని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు అసెంబ్లీ జనరల్ సీట్లలో కనీసం రెండు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే మాత్రమే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం గౌడన్నల ఆత్మ గౌరవం దెబ్బతీసినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సాగర్, రమేష్, భానుప్రకాష్, తాళ్లపెల్లి సదానందం, గోపగాని లింగయ్య గౌడ్, నోముల రాజు, బండారి కర్ణాకర్, నందం, సట్ల రాంబాబు, కాసగోని రమేష్, మేకల మల్లయ్య, జనగాని కుమారస్వామి, తడగోన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఎదుట ఆశా ల ధర్నా



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి శిక్షణ పొంది, గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారి జీవితాలు దుర్భరంగా మారిపోతున్నాయి. ఆర్థికంగా చితికి పోతున్న ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్లు బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం తమపై అధిక పని భారం మోపుతుందని, వెంటనే పని భారాన్ని తగ్గించి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొంకటి పద్మ, కొమ్ముల స్వరూప నక్క వసంత, చెప్పాల పారిజాతం, అలేఖ్య, కల్పన, పద్మ, సునీత, కండే సునీత, స్వరూప, లక్ష్మీ, జ్యోతి, అన్నపూర్ణ, సంగీత, పుల్లి, జమున, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ గర్జనను విజయవంతం చేయాలి


**పోస్టర్ ఆవిష్కరణలో జేఏసీ నేతల పిలుపు**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** గౌడల రాజ్యాధికారమే లక్ష్యంగా హనుమకొండ సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ గ్రౌండ్ లో అక్టోబర్ 1న నిర్వహించనున్న గౌడ గర్జనను విజయవంతం చేయాలని గౌడ జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ గర్జన పోస్టర్ ను జేఏసీ నేతలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏళ్ల తరబడి గీతకార్మికులు హక్కుల సాధనలో వెనుక బడ్డారని, గౌడన్నల సంక్షేమం, రాజకీయాలలో సముచిత స్థానం కల్పించాలనే డిమాండ్ తో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వాయి పాపన్న స్ఫూర్తి తో గౌడన్నలు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో గౌడ జేఏసీ నేతలు మార్క సునీల్ గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, నాగపురి భానుప్రకాశ్ గౌడ్, శ్రీపతి రవీందర్ గౌడ్, గొడిశాల సమ్మయ్య గౌడ్, గొడిశాల కుమారస్వామి గౌడ్, జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, రాజేష్ గౌడ్, సీఎం గౌడ్, చిట్టి గౌడ్, కార్తీక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భిక్షపతి గౌడ్, కుమార్ గౌడ్, వీరస్వామి గౌడ్ పాల్గొన్నారు.

# వరల్డ్ టూరిజం డే సందర్భంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**పాల్గొన్న స్వచ్ఛత వారియర్స్ టీం కెప్టెన్ ఆకుల రజిత**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో వరల్డ్ టూరిజం డే సందర్భంగా ఎల్లమ్మ టెంపుల్ వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న పురపాలక సంఘ చైర్పర్సన్ హుస్నాబాద్ స్వచ్ఛత వారియర్స్ టీం కెప్టెన్ ఆకుల రజిత వెంకన్న స్వచ్ఛత వారియర్స్ సభ్యులతో ఆలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, దేవాలయం ముందు ఉన్న ప్రాంగ ణాన్ని శు భ్రపరిచారు. చైర్పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణానికి వచ్చే భక్తులందరూ ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని దానికి బదులు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును వాడాలని, టెంపుల్ ఆవరణలో భక్తులు చెత్త వేయకూడదన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి కమిషనర్ రాజశేఖర్ కౌన్సిలర్స్ పున్న లావణ్య సది, భాగ్య రెడ్డి మ్యాదరబోయిన శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ శంకర్ రెడ్డి, ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చంద్రమౌళి, శ్రీనివాస్ సమ్మయ్య, జూనియర్ అసిస్టెంట్ నీల కుమార స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్, జవాన్లు సారయ్య, ప్రభాకర్, భక్తులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి




**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులోనీ మినీ సమావేశ మందిరం బీసీ డెవలప్మెంట్ అధికారి బి. రవీందర్, అధ్యక్షతన తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులి అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని విద్యారంగం, సమాజంలో ఉన్నత విలువలతో కూడిన జీవితం కొనసాగించేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని, ప్రస్తుతం సమాజం ఆయన జీవితం ఆదర్శప్రాయంగా తీసుకోవాలని వారు సూచించారు. తెలంగాణ ఉద్యమం కోసం 1969 లో మంత్రి పదవిని సైతం వదిలేసి నిబద్ధత కలిగిన రాజకీయవేత్తగా తెలంగాణ ఉద్యమకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని, రాష్ట్ర చేనేత సహకార రంగా అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని అన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం, తెలంగాణ ఉద్యమం లలో చురుకుగా పాల్గొన్నారని, బీసీ సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి బీసీల ఆర్థిక అభివృద్ధి స్కీం కింద లక్ష రూపాయల పథకం మంజూరు చేయడం జరిగిందని, చేనేత రంగ అభివృద్ధికి తదితర స్కీములు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కులాల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజు, బీసీ సంఘం నాయకులు దోర్నాల వెంకటేశ్వర్లు, బీసీ సంఘాల సమన్వయకర్త కన్న పరశురాములు, డిటిఓ నర్సింహ రెడ్డి, డిహెచ్ఓ కేఆర్ లత, డిఏఓ వినోద్ కుమార్, డీఈవో రాము, డిపిఓ రంగాచారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కొర్నిలియస్, ఎడి హ్యాండ్లూమ్స్ చౌడేశ్వరి, బిసి సంఘం నాయకులు ఎక్కలదేవి సింహాద్రి, మచ్చ బాల నరసయ్య, పిట్టల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద గుండె బాధిత చిన్నారులకు అండగా నిలిచిన ప్రొ. జయశంకర్ ఫౌండేషన్



**మహాదేవపూర్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** హైదరాబాదు లోని నిమ్స్ హాస్పటల్ కు ఇటీవల బ్రిటన్ నుండి ప్రత్యేక గుండె సంబంధిత పిల్లల డాక్టర్ల బృందం రావడంతో నిరుపేద పిల్లలను దృష్టిలో పెట్టుకొని సొంత ఖర్చులతో వెహికల్, పుడ్డు అరేంజ్ చేసి భూపాలపల్లి ములుగు హన్మకొండ పెద్దపల్లి జిల్లాలకు సంబంధించి సుమారు 15 మంది నిరుపేద గుండె బాధిత పిల్లలను వారి తల్లిదండ్రులను హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ కి తీసుకువెళ్లి డాక్టర్లతో చెకప్ చేయించి అందులోని కొంతమంది పిల్లలకు గుండె ఆపరేషన్ చేయించిన మందులు కూడా ఇప్పించిన ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మారుతి అనంతరం పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబానికి చెందిన వారని కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితి మాది ఇందులో మా పిల్లలకు గుండె జబ్బులు రావడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో మా నిరుపేద పిల్లల పరిస్థితి తెలుసుకొని జయశంకర్ ఫౌండేషన్ వాళ్లు సొంత ఖర్చులతో మా పిల్లల్ని మమ్మల్ని హైదరాబాద్ హాస్పిటల్ కి తీసుకువచ్చి ఉచితంగా ఆపరేషన్ చేయించి మాకు అండగా నిలిచారని పిల్లల తల్లిదండ్రులు జయశంకర్ ఫౌండేషన్ వారికి రుణపడి ఉంటామని అన్నారు.

## షిన్వా అనే మందు ఉపయోగంపై రైతులకు అవగాహన




**ఎల్కతుర్తి సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో, అవగాహన సదస్సు ఎల్కతుర్తి మండలంలోనీ చింతలపల్లి గ్రామములో, రైతు అవగాహన సధస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సేల్స్ ఎక్స్క్యూటివ్ ఏలూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంటలో తామర పురుగు, పచ్చ పురుగు, లదే పురుగు, అన్ని రకాల పురుగు నివారణకై షిన్వా అనే మందు యొక్క ఉపయోగాలను, వాడే విధానాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు షిన్వా వాడిన రైతు కుడుతల రమేష్ పత్తి పంటను రైతులు పరిశీలించారు. తనయొక్క ఫలితాలను తోటి రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుడితాడి అనత రాజు, ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, గ్రామ, ఉపసర్పంచ్ హింగే సంతాజీ, రైతులు మరియు ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ, సేల్స్ రిప్రజెంటివ్ జే. చంద్రమౌళి, ఫీల్డ్ స్టాఫ్ టీ. హరీష్, ఏ. రంజిత్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి యువరైతు ఆత్మహత్య



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** మండల పరిధిలోని కొప్పూర్ గ్రామానికి చెందిన యువరైతు దాట్ల ప్రవీణ్ (38) అప్పుల బాధతో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు గత కొంతకాలంగా వ్యవసాయంలో నష్టాలు రావడం నీటి కొరతతో బావులు త్రవ్వగా దేనిలోనూ నీళ్లు పడలేదు. దీంతో అప్పుల పాలైనట్లు తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ భూమి వద్ద సోమవారం క్రిమిసంహారక మందు తాగి పడిపోగా స్థానికులు గమనించి హుటాహుటిన ముల్కనూర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుని తండ్రి మొగిలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వంట కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి




**కోరుట్ల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** వంట కార్మికుల పెండింగ్ బిల్లులను వేతనాలను చెల్లించాలని రాస్తారోకో మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులను పెంచిన గౌరవేతన 3000 రూపాయలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. బుధవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తు రాష్ట్ర రోకో చేపట్టి ప్రభుత్వానికి నిరసనగా నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే వెంటనే ప్రత్యక్ష పోరాటాలు చేపడుతామని రానున్న ఎన్నికలలో ప్రజలు చైతన్యవంతం చేసి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నేతలు చెన్నవేని దశరథం, మునుగోరి హనుమంతు, కొంక భాగ్య, సంగం పద్మ, గంగు లక్ష్మి, పరమేశ్వరి, నర్సు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ ఆర్కేడ్ లో గణేశ్ ఉత్సవాలు

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** నిజాంపేట లో వినాయక నవరాత్రోత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. అపార్ట్ మెంట్లు, కాలనీలు, బస్తీల్లో ఈ సారి పెద్ద సంఖ్యలో వినాయకులను పెట్టారు. నిజాంపేటలోని వసంత్ నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 10ఏ పాండురంగ ఆర్కేడ్ లో వినాయక నిమజ్జన ఊరేగింపు కన్నుల పండువగా సాగింది, భాజా భజంత్రీలు, చిన్నారులు, పెద్దల నృత్యాలతో హెూరెత్తింది. కార్యక్రమంలో మురళీ కృష్ణ, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, సంజీవ్, సురేశ్, అపార్ట్ మెంట్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడిలోకి తరలిన గణనాథులు





**హుజూరాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** హుజూరాబాద్ నియోజకవర్గం లోని గణనాథులు నిమర్జనం కోసం బుధవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లాయి. గత తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజించిన గణనాథులను చివరి రోజైన బుధవారం రోజున మరింత భక్తిశ్రద్ధలతో పూజించి, గణనాథులను వివిధ రకాల వాహనాలలో భక్తులు నిమజ్జనం కోసం తీసుకువెళ్లారు. హుజూరాబాద్ పట్టణంలో మున్సిపల్ అధికారులు వివిధ ప్రదేశాలలో నిమజ్జనం పాయింట్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల పాయింట్లలో ఎమర్జెన్సీ విభాగంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు కూడా పాల్గొని ఎమర్జెన్సీ సేవలు అందించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు తగిన ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా గణపతి బప్పా మోరియా అంటూ స్మరిస్తూ నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు.

## కొడిమ్యాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి



**కొడిమ్యాల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో కుల బంధువుల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం చేసిన త్యాగాలను సేవలను స్మరిస్తూ వారి అడుగుజాడలో నడవాలని అందరిని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు చెన్న దేవేందర్, ప్రధాన కార్యదర్శి కట్టేకోల రాజేంద్రప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు, ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వీరాబత్తిని రాజు, కోశాధికారి అంకం మహేందర్, కార్యవర్గం కొండ దేవయ్య, చెన్న దేవయ్య, పాసికంటి రాజేంధ్రప్రసాద్, పాసికంటి నర్సయ్య, దూడం రవి, వడ్లకొండ మధు, బాలే నరేందర్, మచ్చ నారాయణ, సామల తిరుపతి, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

### నివాళులర్పించిన పద్మశాలి సంఘం

**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా జనగామ పద్మశాలి సంఘం (పోపా) అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు వేముల బాలరాజు, జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.... పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వాహించడం సంతోషమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవికీ (1969 సం.లోనే) రాజీనామా చేసిన తొలి ప్రజాప్రతినిధి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జనగామ జిల్లా కేంద్రం ప్రధాన కూడలిలో పెట్టాలని అన్నారు. బాపూజీ నివాసం తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువు జలదృశ్యంలో తెలంగాణ సాంస్కృతిక కేంద్రాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు మీద ఏర్పాటు చేయాలని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా ప్రధాన కార్యదర్శి అక్కలదేవి సింహాద్రి, జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్, కాముని శ్రీనివాస్, దోర్నాల కుమార్, జనగామ పోపా సహాయ కార్యదర్శి నల్ల ఆంజనేయులు, జనగామ పోపా మాజీ అధ్యక్షులు మచ్చ బాలనర్సయ్య, బళ్ళ శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేష్, చింతకింది వేణుమాధవ్, కూరపాటి శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, గణపురం కార్తిక్ తేజ, మంచికట్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## 1 లక్ష 62 వేలు పలికిన వెలమ సంఘం గణపతి లడ్డు



**జగిత్యాల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** పద్మనాయక వెలమ సంక్షేమ మండలి అద్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలోని లడ్డు వేలం వేయగా ఒక లక్ష 62 వేల రూపాయలు పలికిందని అసంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్ రావు, వేణుగోపాల్ రావు లు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో గత కాలంగా క్రమం తప్పకుండా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామన్నారు. సంఘ సభ్యుల సహకారంతో ప్రతిఏటా వైభవంగా గణపతిని ప్రతిష్టించుకొని ఘనంగా నిమజ్జనం చేస్తున్నామన్నారు. ప్రతిసారిలాగే ఈ సారి లడ్డును వేలం వేయగా రాంపూర్ గ్రామానికి చెందిన చెన్నమనేని సుశీలబాబు-క్రిష్ణ భారతిల కుమారుడు షౌరవ్ బాబు ఒక లక్ష 62 వేల రూపాయలకు పొందారన్నారు. అలాగే వెలమ సంక్షేమ మండలి ప్రత్యేక అవసరాలకై కొండపల్కల రామచందర్ రావు దంపతులు ఒక లక్ష్య రూపాయలను ఇచ్చారని వీరికి సహకరించిన కొండపల్కల సుమన్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహకారంతో ఈ సారి ప్రతిరోజు అన్నదానం చేపట్టామని ఇదే తరహాలో అందరి సమిష్టి కృషితో వెలమ సంక్షేమ మండలి అభివృద్ధికి కృషిచేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్ రావు, వేణుగోపాల్ రావు లు తెలిపారు.

## మాకు అంగన్వాడి కేంద్రాల నిర్వాహణ అప్పగించొద్దు

### పంచాయతీరాజ్ కార్యదర్శులు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ఇప్పటికే ఎన్నో పనులతో ఎన్నో సమస్యలతో శతమాతమవుతున్న మాకు మమ్ములను దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాకు అప్ప జెప్పవద్దని ముందస్తుగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కట్కం ప్రభు. ఎంపీ ఓ కృపాకర్ కు పంచాయతీ రాజ్ కార్యదర్శిలు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో వారు పేర్కొన్న అంశాలు నిత్యం గ్రామపంచాయతీలో సమావేశాలు, వైకుంఠధామాలు, ప్రేరిగేషన్ షెడ్, చెత్త నిర్వహణ,బి ఎల్ఓల నిర్వహణ, డ్రై డే, ఇలా ఎన్నో పనులు నిత్యం చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని ఇంకా అదనంగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ అప్పుజెప్పవద్దని వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు గురుడు శ్రీకాంత్, రాకేష్, రాణి, దివాకర్, వినయ్, సరిత, రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మేఘన హాస్పిటల్ 3వ వార్షికోత్సవం

### సంగీత దర్శకులు సాయికిరణ్‌కు ఘన సన్మానం

**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని మేఘన హాస్పిటల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా జేఎస్కే ట్యూన్స్ ఛానల్ అధినేత సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ ను బుధవారం జనగామలో ఘనంగా సన్మానించారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రీతి దయాళ్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ శశిధర్ చేతుల మీదుగా సాయికిరణ్‌ను శాలువ మెమెంటోతో సత్కరించారు. ఇటీవల జేఎస్కే ట్యూన్స్ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేసిన సరికొత్త జానపద గీతం గుమ్మ గుమ్మ గుమ్మడిల్ల పాట తక్కువ సమయంలోనే ఐదు లక్షల మంది ప్రేక్షక ఆదరణ పొందడం అభినందనీయమని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రీతి దయాళ్ అన్నారు. ఈ ఆధునిక సాంకేతిక సమాజంలో మన సంస్కృతి సంప్రదాయాలపై ఇలాంటి సందేశాత్మక పాటలు ఇంకా మునుముందు మరెన్నో రావాలని డాక్టర్ శశిధర్, డాక్టర్ యశ్వంత్ కోరారు. ఈ సందర్భంగా సన్మానగ్రహిత సాయికిరణ్ మాట్లాడుతూ ఈ ప్రోత్సాహం నాలో నూతన ఉత్తేజం కలిగించిందని, మునుమందు ఎన్నో జానపదాలు రచించి స్వరపరిచి వీడియోలు చిత్రీకరిస్తానని తెలియజేస్తూ జేఎస్కే ట్యూన్స్ బృందం పక్షాన మేఘన హాస్పిటల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి దయాళ్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ శశిధర్, డాక్టర్ సుష్మిత, యాదగిరి, అశోక్, నరేంద్రనాథ్,అభిషేక్,దీప్తి, సృజన్ రాయ్, మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# అపార దేశభక్తుడు, నిఖార్సైన తెలంగాణవాది "ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ"



**జగిత్యాల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, నైజాం వ్యతిరేక పోరాట యోధుడు, ప్రజా ప్రతినిధి, బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కృషి చేసిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి ని పురస్కరించుకొని అంగడి బజార్లో జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బత్తుల కొండయ్య, బీసీ నాయకులు రాగిళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవపురం గణేశుడి లడ్డు వేలం రూ.1,07, 500



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పార్శీగుట్ట సంజీవపురం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం నాడు వినాయకుడి లడ్డుకు వేలం పాట నిర్వహించగా, స్థానిక కాంట్రాక్టర్ (మేస్త్రీ) పద్మారావు అత్యధికంగా రూ ఒక లక్షా ఏడువేల ఐదు వందల రూపాయలు వేలం పాట పడి గణనాధుడి లడ్డు దక్కించుకున్నారు. వినాయకుడి లడ్డు ను వేలంపాటలో దక్కించుకోవడం ఇది మూడవ సారి అని, లడ్డును తీసుకున్న ప్రతిసారి తనకు అన్నీ శుభాలే జరుగుతున్నాయని, ఆ విశ్వాసంతోనే తిరిగి లడ్డు వేలం పాటలో పాల్గొని, దక్కించుకున్నానని పద్మారావు వివరించారు. సంజీవపురం అసోసియేషన్ ప్రతినిధులు జగదీష్, చింతల రాజేందర్, చక్రధర్, నారా నర్సింగ్, సూర్య ప్రకాశ్, ప్రదీప్ సందీప్, సంజీవ్, బాలాజీ, శేఖర్ పాల్గొన్నారు.

# ఆర్డీవో సతీమణి రేగుల సునీతకు డాక్టరేట్ ప్రధానం



**హుజురాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** హుజురాబాద్ ఆర్డీవో రాజు సతీమణి రేగుల సునీత కు రామనంద తీర్థ మరాఠ్వాడ విశ్వవిద్యాలయం నాందేడ్ నుండి డాక్టర్ దిగంబరామారావు మోరే పర్యవేక్షణలో వృక్షశాస్త్రంలో స్టడీస్ ఆన్ ఇన్ విట్రో కన్వర్జేషన్ అండ్ ప్రోపగేషన్ ఆఫ్ సెలెక్టెడ్ రేర్ ఎండేంజర్ ప్లాంట్స్ ఫ్రమ్ మరాట్వాడ రీజియన్ అనే అంశం పైన పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రస్తుతం కరీంనగర్ లోని మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల లో వృక్షశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఆమెను అభినందించారు.

# సమ్మెపై తగ్గేదే లే...

**నాలుగో రోజు గాంధీలో నర్సుల సమ్మె**




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ నర్సులు నాలుగో రోజు బుధవారం మెయిన్ బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించి, డ్యూటీలను బహిష్కరించారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. గాంధీలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తున్న 350 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సుల జీతాలను ఉన్నట్టుండి రూ32 వేల నుంచి రూ 25 వేలకు ప్రభుత్వం తగ్గించిందని వారు వాపోయారు. అలాగే రెగ్యులర్ నర్సులను విడిచిపెట్టి, ఒక్క తమకే రెండు నెలలుగా కంటిన్యూగా నైట్ డ్యూటీలు వేస్తున్నారని, తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కరోనా పాండమిక్ లో సేవలందించిన తమకు ఇస్తామన్న అలవెన్సులు ఇవ్వాలని కోరారు.



**జనగామ పట్టణం 27వ వార్డులో కూరగాయల మార్కెట్ వద్ద యూత్ గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రుల ఉత్సాహాల భాగంగా గణనాధునికి "మారేడుపత్తి" "గరికతో" (ప్రజామంటలు) స్వామివారికి పూజ**

**రాచకొండ కమిషనరేట్ మల్కాజిగిరి ఏసీపీ గా పనిచేసిన పి. నరేష్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ డీఎస్పీగా నియమించారు. ఇంతవరకు ఉన్న ఆకుల శ్రీనివాస్ మల్కాజిగిరి ఏసీపీగా బదిలిపై వెళ్లారు.** (ప్రజామంటలు)



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**హుజూరాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మున్సిపాలిటీలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి గందె రాధిక ఆధ్వర్యములో జయంతి వేడుకలను పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో పురపాలక సంఘ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి కొలిపాక నిర్మల, గౌరవ వార్డు సభ్యులు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ కె. రాం మోహన్ రాయ్, ఇంచార్జి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి.సాంబరాజు, టిపిఎస్ అశ్వినీ గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, సానిటరీ జవాన్లు, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో.... : మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం రోజున బి ఎస్ పి పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు బండారి సదానందం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి కార్యక్రమాలు బాపూజీ చేనేత సహకార సంఘం లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, నార్త్ జోన్ మహిళా కన్వీనర్ ఆకనపల్లి శిరీష జిల్లా ఇన్చార్జ్ మేకల రవీందర్ జిల్లా కార్యదర్శులు దొడ్డ శ్రీనివాస్, మారేపల్లి మొగులయ్య కూరపాటి రామచంద్రం, రామ్ సారయ్య (వార్డు మెంబర్) నేతుల కుమార్ సీనియర్ బీఎస్పీ నాయకులు రామ్ రాజేశ్వర్ బాపూజీ చేనేత సంఘం నాయకులు వెంకటే శ్వర్లు, బీఎస్పీ నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డీడీఎన్ అర్చకులకు శిక్షణా శిబిరాలు

**కోరుట్ల సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** కమీషనర్ ఏ.చంద్రశేఖర్ హైదరాబాద్ అదేశానుసారము ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని డీ డీ ఎన్ స్కీమ్ అర్చకులకు వివిధ ఆగమాలలో నిష్ణాతులైన పండితుల చే పాంచరాత్ర, శైవ,వైదిక స్మార్త,వైఖానస, వీరశైవ, చాత్తద శ్రీవైష్ణవ, గ్రామదేవత తంత్రసార అగమాలకు సంబంధించి శిక్షణా తరగతులు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము వేములవాడ లోని ఓపెన్ స్లాబ్ నందు తేదీ.01-10-2023 నుండి 03-10-2023 వరకు ఉదయం 10:00 గం.నుండి మ.1:00 గంటల వరకు మ.2:00 గం.నుండి సాయంత్రం 5:00 గ.ల వరకు శిక్షణా తరగతులు నిర్వహించబడును ఉమ్మడి కరీంనగర్ జిల్లా అనగా కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి రాజన్న సిర్సిల్ల జిల్లాలలో గల డీడీఎన్ అర్చకులు వారి ఆగమానుసారము వారికి ఇచ్చిన తేదీలలో శిక్షణకు హాజరు కావాల్సిందిగా డీడీఎన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎటూరి అంజనేయచారి,రాష్ట్ర అధ్యక్షులు నిట్టురి సతీష్ శర్మ జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు మహేంద్రచారి, అల్వాల ఆత్మారాం శర్మ, ఫణీంద్ర శర్మ, లు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. 1న ఉదయము పాంచ రాత్ర ఆగమము, మధ్యాహ్నము వీరశైవ ఆగమము. 2న ఉదయము చాత్తద శ్రీవైష్ణవ ఆగమము, మధ్యాహ్నము వైఖానస ఆగమము, గ్రామదేవత, తంత్రసార ఆగమము 3న ఉదయము శైవ ఆగమము, మధ్యాహ్నము వైదిక స్మార్త ఆగమము జరుగునని తెలిపారు. అర్చకులు ఇట్టి శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు.

# ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్



**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ ఓపెన్ థీమ్ పై జూమ్ సమావేశం సంస్థ అధినేత కె. కుమార్, ప్రసన్న కుమార్, సభ్యులు రూపాలి సర్కార్, మేరియా ఎల్వీరా ఫెర్నేండేజ్, అరింద్ రాయ్, సునీత హుసేన్, సయ్యద్ పెర్వాజ్ అహమ్మద్, శ్వేత ఏ,దివ్య ఓంకారి, శిల్ప ఏ షా, నిర్మల మహేశ్, జయశ్రీ ట్రూహెూ, జెల్డా కాస్ట్రో, లక్ష్మణ్ రావు,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలలనుండి యుకె, యుఎస్ఏ, కెనడా, బ్రెజిల్, ఫిలిప్పీన్స్, సింగపూర్, నెదర్లాండ్స్, నేపాల్, బంగ్లాదేశ్, జమైకా, ఇజ్రాయిల్, ఇండియా దేశాల నుండి ముప్పై మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని శాంతి, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి, సహజ వనరులు, జాతీయ సమైక్యత, ఋతువులు, నైతిక విలువలు మొదలైన అంశాలపై రాసిన కవితలు ఆలపించారని తెలంగాణ రాష్ట్రం నుండి చురుకుగా పాల్గొంటున్న ఫర్టైల్ బ్రేన్స్ రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో గోపాల్ పుర్దానీ, సరస్వతీ పోస్వాల్, డాక్టర్ రూపాలి సర్కార్ గౌర్, డాక్టర్ గంగలక్ష్మి పట్నాయక్, గార్గి షా,టిల్ కుమారి శర్మ, షరన్ స్పూర్తి, మనటిట హచిన్ సన్, ఇసాక్ కోహెన్, గార్గి మిశ్రా, శ్యామ్ ప్రసాద్ పట్నాయక్, రేణుకుంట్ల మురళి, జిల్ షెర్మన్ కిమ్మెల్ మన్, సేటలూరి పద్మావతి, శ్రీధరన్ పరకోడె, ప్రభాశాస్త్రి జ్యోషుల, ల్యూషియ డరామస్, పూజ కృష్ణ, మిలిదాస్, లారా గ్రెవెల్, జహంగీర్ రుష్ తుమ్,మేరియ ఎల్ విరా,లవ్ ఇనిఫినిటీ,హిరెమ్ ల్యారూ, డామినిక్ విన్ డ్రామ్, జనరలిసిమో బ్రైన్ ఫ్రాన్కో కాయస్, సజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య మహాసభ జనగామ జిల్లా నూతన కార్యవర్గం



**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా నూతన కార్యవర్గం జనగామలో బుధవారం ఎర్పాటు చేశారు. 2023-24 సంవత్సరానికి అధ్యక్షులు పార్శి కమల్ గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జైన రమేష్, కోశాధికారిగా బుచ్చిబాబు ఏకగ్రీవంగా ఆమోదించి నియామక ఉత్తర్వులు జారి చేశారు. సంస్థని ముందు వరుసలో నిలబెట్టి వైశ్యులకి గొప్ప స్థానాన్ని కల్పించడంలో కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఆర్యవైశ్యుల పెద్దలు జొన్నల రాజేశ్వర రావు, పజ్జూరి గోపయ్య, పోకల లింగయ్య, మహంకాళి హరిచందర్ గుప్త, జైన రమేష్, పజ్జురి జయహరి, అరుగుల శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, గంగిషెట్టి ప్రమోద్, పజ్జురి వేణు గోపాల్, గట్టు అమర్, ఐత బుచ్చిబాబు పాల్గొన్నారు.

# జావెలింగ్ త్రో లో స్టేట్ కు ఎంపికైన 'కె. రసజ్ఞ'



**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** జావెలింగ్ త్రో లో స్టేట్ కు ఎంపికైన న్యూ క్రీషన్ స్కూల్ బాలిక కె. రసజ్ఞ ఎంపికయ్యారు. ఈనెల 16న జనగామ మినీ స్టేడియంలో జరిగిన జావెలింగ్ త్రో పోటీల ఫలితాల్లో చంపక్ హిల్స్ న్యూ క్రియేషన్ స్కూల్ లో 10 వ తరగతి విద్యార్థిని, కె. రసజ్ఞ సెప్టెంబర్ 30న కరీంనగర్ లో జరిగే తెలంగాణ స్టేట్ లెవెల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సౌత్ జోన్ అండర్ 16 జావెలింగ్ త్రో ఈవెంట్స్ కి ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ కోచ్ రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ పోటీల్లో గెలిచి జిల్లాకి మంచి పేరు తేవాలని పాఠశాల హెచ్ఎం కిరణ్మయి విద్యార్థిని ప్రోత్సహించారు. స్పోర్ట్ ఎచ్ఓడి సత్య రంజన్, ఉపాధ్యాయులు అభినందించారు.



**జనగామ పట్టణం 18వ వార్డు వాసవి కాలనీ ఫేస్-2 లో మహిళలు అందరూ కలిసి 101 దీపాలతో నిర్వహించిన దీపారాధన**

# రచయిత్రి డాక్టర్ వరూధినికి మాతృ వియోగం


**పరమార్శించిన జనగామ కవులు**



**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** జనగామ పట్టణానికి చెందిన రచయిత్రి,వనిత క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి వరూధిని ఇటీవల మాతృమూర్తి మంగమ్మ (58) ఆకస్మికంగా మృతి చెందగా బుధవారం జనగామ జిల్లా కవులు కుటుంబాన్ని పరమర్శించి సానుభూతి ప్రకటించారు. ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని తెలిపి మనోనిబ్బరాన్ని కలిగించారు. పరమర్శించినవారిలో జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్, గద్దం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, అంబాల శివనాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సౌత్ జోన్ స్టేట్ మీట్ కి సునీల్ కుమార్ ఎంపిక

**ఆర్థిక సహాయం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఆఫ్జల్**



**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** జనగామ ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామ ఏ ఇ టి ఫస్ట్ ఇయర్ చదువుతున్న గుల్లారి సునీల్ కుమార్ ఇటీవల జనగామ జిల్లా స్థాయిలో (మినీ స్టేడియంలో) జరిగిన హమ్మర్ త్రో, షాట్ పుట్ పోటీలో రాణించి స్టేట్ మీట్ కి సెలక్షన్ అయినందుకు సునీల్ కుమార్ కి కాలేజీ స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్ కి కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆఫ్జాల్ అభినందనలు తెలిపి, సునీల్ కుమార్ కి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 30 న కరీంనగర్ లో జరిగే సౌతజోన్ స్టేట్ మీట్ లో కూడా మంచి ప్రదర్శన చేసి జాతీయ స్థాయికి సెలక్షన్ కావాలని కోరారు. జిల్లా స్థాయి సెలక్షన్ కి సునీల్ కి సహాయం చేసిన పి ఇ టి మనోజ్ కుమార్, రంజిత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొని అభినందనలు తెలిపారు.

# జాతీయ స్థాయిలో ఉత్తమ పర్యాటక గ్రామ అవార్డు

**అందుకున్న పెంబర్తి సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్**

**తెలంగాణ హస్తకళలు, పర్యాటక కేంద్రాలకు లభించిన గుర్తింపు**



**జనగామ సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం డిల్లీలో జాతీయ స్థాయిలో ఉత్తమ పర్యాటక గ్రామంగా పెంబర్తి గ్రామం ఎంపికైన సందర్భంగా ప్రగతి మైదానంలో అవార్డ్ ను అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 2 ఉత్తమ పర్యాటక గ్రామాలు పెంబర్తి, చంద్లాపూర్ గ్రామాలు ఎంపిక కాగా బుధవారం అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత మండపంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి శ్రీమతి విద్యావతి చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలాజా రామయ్యర్, పెంబర్తి గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు అందుకున్నారు. వారి వెంట సెక్రటరీ ప్రఫుల్ రెడ్డి, అంబాల నారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు. కాగా జాతీయ స్థాయిలో అవార్డు రావడంతో మంత్రి దయాకర్ రావు, ప్రముఖులు, గ్రామస్తులు సర్పంచ్ కి అభినందనలు తెలిపారు.



జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో గణేష్ మంటపాన్ని డీఎస్పీ వెంకటస్వామి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు, ఆలయ అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆహుతులకు తీర్థ ప్రసాదంతో పాటు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేశారు.



# తెలుగు సినిమా రంగంలో
# ఒంటరి పోరు

### చిన్న సినిమా నిర్మాతలకు అండగా ఒకే ఒక్కడు
### డిస్ట్రిబ్యూటర్ బుర్ర ప్రశాంత్ గౌడ్

తెలుగు సినిమారంగంలో చిన్న, కొత్త సినిమా నిర్మాతలు, దర్శకులు తమ సినిమాలను విడుదల చేయడం భగీరథ ప్రయత్నంఏ. సినిమా నిర్మించాలనే ఆకాంక్షతో, ఎన్నో వ్యయ ప్రయాసలను తట్టుకొని, నిర్మించిన సినిమాను విడుదల చేయడం అసాధ్యంగా మారిపోయింది. చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాలను విడుదల చేయడమంటే మామూలు విషయం కాదు. మధ్యతరహా సినిమాలను విడుదల చేయాలంటేనే నిర్మాతలకు తల ప్రాణం తోకకు వస్తుంది. అలాంటి వారికి కొంగుబంగారంగా బుర్ర ప్రశాంత గౌడ్ నిలుస్తున్నాడు. సినిమా నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్ గానే కాకుండా, కోవిడ సమయంలో సినిపరిశ్రమలోని జూనియర్ నటులను, చిన్న కార్మికులకు ఎంతో సహాయం చేస్తూ, మానవీయ కోణంలో కూడా తన మంచితనాన్ని చాటుకొన్నాడు. అలాంటిది చిన్న నిర్మాతల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందుకే సంవత్సరాలుగా కొన్ని చిత్రాలు ల్యాబుల్లోనే ఉన్నాయి. ప్రతి ఒక్కరూ సినిమా అంటే ప్యాషన్ తోనే ఈ రంగంలోకి వస్తారు. అదేవిధంగా సినిమాను వ్యాపారంగా చేసుకొని ఉన్నదాంట్లో నిజాయితీగా నాలుగు రుపాయాలు సంపాదించుకుందామనే ఆలోచనతో, ఆస్తులు అమ్మి, ఫైనాన్స్ తీసుకొని ఎంతో కష్టపడి నిర్మిస్తారు. కాని ఆ చిత్రాలు విడుదలకు నోచుకోవు. సొంతంగా విడుదల చేద్దామనే సాహసం చేస్తే థియేటర్లు కూడా, రెంట్ కు దొరకని పరిస్థితుల్లో ఆర్థకలితో నిద్రించే నిర్మాతలు తెలుగు పరిశ్రమలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అలా అని చిన్న సినిమాలనే కాకుండా, రామ్ గోపాల్ వర్మ లాంటి లబ్ద ప్రతిష్టులు నిర్మించిన సినిమాలు, కొన్ని హిందీ సినిమాలు కూడా విడుదల చేశారు. అలాంటి వారికి అండగా, చిన్న సినిమాలకు పెద్దన్నగా నిలబడుతున్నాడు ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ప్రశాంత్ గౌడ్. తమకున్న బడ్జెట్లో సినిమాలను తీసి, వాటిని రిలీజ్ చేసి వచ్చే డబ్బులను మళ్లీ సినిమాలపై పెట్టే నిర్మాతలకు అండదండగా ఉండే ఒకే ఒక వ్యక్తి ప్రశాంత్ గౌడ్. చలన చిత్రపరిశ్రమలో ఎలాంటి అనుభవం లేకున్నా, సినిమా మీద ఉన్న అనురక్తితో సినిమారంగంలోకి ప్రవేశించిన ప్రశాంత, తాను నిలదొక్కుకోవాడమే కాకుండా, తనలా వచ్చిన, వస్తున్న వారికి అండదండగా ఉంటున్నారు. ప్రశాంత్ గౌడ్ ఈ పేరు తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న నిర్మాతల పట్ల భరోసా. ఒకరకంగా చెప్పాలంటే చిన్న సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేసే ధైర్యశాలి. గత 12 సంవత్సరాలుగా ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా దేనికి సడలక ఫిల్మ్ ఇండస్ట్రీలోనే ఉంటూ ఇప్పటికి 45 కు పైగా చిన్న సినిమాలను నైజాంలో డిస్ట్రిబ్యూట్ చేసి ఆ నిర్మాతల కుటుంబంలో సంతోషానికి కారకుడయ్యాడు. సార్థక మూవీస్ పతాకంపై పలు సినిమాలకు నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్ గా, ఫైనాన్సర్ గా వ్యవహరించారు. ఇతర భాషా చిత్రాలను కూడా తెలుగులో డబ్బింగ్ చేశారు. తనకున్న ఎగ్జిబ్యూటర్, డిస్ట్రిబ్యూటర్ల పరిచయంతో స్క్రీన్స్ లీజ్ తీసుకొని మరి చిన్న సినిమాలను ఆదుకునే ఘనుడు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేదు మంచి సినిమానా కాదా అనేది ఆయన సిద్దంతం. అందుకే పెద్ద హీరోలు, పెద్ద బ్యానర్లు, పెద్ద నిర్మాతలు ఉన్నప్పటికీ తనను నమ్ముకున్న నిర్మాతల కోసం నిలబడే మానవతా వాది. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చిన్న సినిమాలు కూడా బ్రతకాలి అనే ఒకే ఒక ఆకాంక్షతో చిన్న నిర్మాతలకు పెద్దన్నగా మారారు ప్రశాంత్ గౌడ్. ప్రశాంత్ గౌడ్ ఉన్నారన్న ధైర్యంతోనే, కొంత మంది చిన్న నిర్మాతలు సినిమాలను నిర్మించడానికి ముందుకు వస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికే ఎన్నో సినిమాలను తన భుజస్కందాలపైన మోసిన డిస్ట్రిబ్యూటర్ ప్రశాంత్ గౌడ్ తాజాగా విడుదలైన తురుమ్ ఖాన్ లు చిత్రాన్ని కూడా ఆయనే స్వయంగా డిస్ట్రిబ్యూట్ చేశారు. ఒకవైపు జవాన్, మిస్ శెట్టి మిస్టర్ పొలి శెట్టి లాంటి సినిమాలు ఉన్నా సరే మంచి సినిమాలు ఎన్ని వచ్చినా



ప్రేక్షకులు ఆధారిస్తారనే నమ్మకంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి థియేటర్లో ఈ చిత్రాన్ని విడుదల చేసి... చిన్న సినిమాలను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ వెనకడుగు వేయరని మరోసారి రుజువు చేశారు. మామూలుగా ఒకరికి సాయం చేస్తేనే మనందరం అతన్ని మహాత్మునిలా చూస్తాము, అలాంటిది ఒక సినిమాకు సాయం చేయడం అంటే దాదాపు ఒక వంద, రెండొందల మందికి సాయం చేసినట్లే. అందుకే తెలుగు ఇండస్ట్రీలో చిన్న సినిమాలను నిర్మించే నిర్మాతలు ప్రశాంత్ గౌడ్ పెద్దన్న అనడంలో సందేహం లేదు. ఇంకా ఇలాంటి ప్రశాంత్ గౌడ్ లు తెలుగు ఇండస్ట్రీకి కావాలని చిన్న నిర్మాతలు కోరుకుంటున్నారు. మరిన్ని మంచి సినిమాలు రావలంటే ప్రశాంత్ గౌడ్ విజయవంతంగా ముందుకు సాగాలని ఇండస్ట్రి వర్గాల్లో చిన్న నిర్మాతలు చర్చించుకుంటున్నారు. సినిమా బతకాలంటే ఇలాంటి వారు ఇండస్ట్రికి అవసరం. చిన్న సినిమా నిర్మాతలకే కాకుండా, సినీరంగంలోకి రావలనుకొనే యువకులకు ప్రశాంత స్పూర్తిగా నిలుస్తున్నాడు.

## ఆస్కార్‌కు అధికారికంగా మళయాల చిత్రం

### 2018 సినిమా ఎంపిక చేస్తూ ప్రకటన

'ఆస్కార్ 2024' అవార్డుల కోసం ఇండియా నుంచి మలయాళం చిత్రం '2018' అధికారికంగా ఎంపికైయింది. వచ్చే ఏడాది ప్రదానం చేసే ఆస్కార్ అవార్డుల కోసం బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో '2018' చిత్రాన్ని ఎంపిక చేశారు. ప్రముఖ దర్శకుడు గిరీష్ కాసరవల్లి అధ్యక్షతన 17మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ, ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న మొత్తం 22 చిత్రాలను కమిటీ వీక్షించిన అనంతరం.. ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ కేటగిరి కోసం '2018' సినిమాను ఎంపిక చేసింది. 2018లో కేరళలో సంభవించిన వరదల ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో టోవినో థామస్ ప్రధాన పాత్ర పోషించారు. జూడ్ ఆంథోనీ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రేక్షకుల గొప్ప భావోద్వేగాన్ని కలిగించింది. వరదల్లో మనమే చిక్కుకుపోయామా అనుకునేంత గొప్పగా దర్శకుడు ఈ చిత్రంలోని సన్నివేశాల్ని మలిచాడు.'ఎవ్రీవన్ ఈజ్ ఎ హీరో' అనేది ఈ సినిమాకి ఉపశీర్షిక. ఆ ట్యాగ్ లైన్ కి తగ్గట్టు ఇందులోని ప్రతి పాత్ర ప్రేక్షకుడి మనసులో ముద్రవేసుకుంది. అటు కమర్షియల్ గానూ ఈ సినిమా పెద్ద విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద రూ.100కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అత్యున్నత సాంకేతిక నిర్మాణ విలువలతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పుడు బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో ఆస్కార్ కి పోటీ పడుతుంది.


## 3న టైగర్ నాగేశ్వర రావు ట్రైటర్ విడుదల

మాస్ మహారాజా రవితేజ దర్శకుడు వంశీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాలలో ఇది కూడా ఒకటి. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం అక్టోబర్ 20న గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబవుతోంది. ఇప్పటికే విడుదలైన గ్రిప్పింగ్ టీజర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తుంది. విడుదల తేదీ దగ్గర పడుతు ఉండటంతో మేకర్స్ చిత్ర ప్రమోషన్స్‌పై దృష్టి పెట్టారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలకు సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అక్టోబర్ 3న పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ విషయం తెలుపుతూ ఓ మాసివ్ పోస్టర్‌ని మేకర్స్ వదిలారు. అడవిలో పులిని వేటాడే విధంగా రవితేజ తన ప్రత్యర్థులపై దాడి చేస్తున్నట్లుగా.. ఈ పోస్టర్‌లో రవితేజ కనిపిస్తున్నారు. రవితేజ ఇందులో బీడీ తాగుతూ డాషింగ్‌గా కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ చూస్తుంటే అక్టోబర్ 20న టైగర్ వేట మాములుగా ఉండదనేది అర్థమవుతోంది. రవితేజ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోన్న చిత్రమిది. ఖచ్చితంగా ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్స్‌లా ఉంటుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున ఈ చిత్రం నుంచి ఇప్పటివరకూ రెండు పాటలను విడుదల చేశారు మేకర్స్.

## హత్యాయత్నానికి పాల్పడిన వారిపై ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** బుధవారం పిర్యదురాలు నర్సవ్వ అమ్మక్కపేట్ గ్రామనివసురాలు ఇచిన పిర్యాదు మేరకు ఆమె తమ్ముడు అయిన పల్లెపు నర్సయ్య 30 సం. వడ్డర, అమ్మక్కపేట్ గ్రామ నివాసుడు అతడికి మరియు ఇదే గ్రామానికి చెందిన ఇస్లవాత్ నగేష్ 25 సంవత్సరాలు లంబాడి అనునతదికి గతంలో పాతగొడవలు ఉన్నాయి అని, గతంలో పల్లెపు నర్సయ్య యొక్క ట్రాక్టర్స్ నుండి నిందితుడు అయిన ఇస్లావాత్ నగేష్ అనునతడు రెండు సార్లు డిజిల్ దొంగతనం చేయడంతో నర్సయ్య అతడిని గట్టిగా మందలించడంతో, అట్టి విషయంను నగేష్ మనస్సులో పెట్టుకొని నర్సయ్య అనే వ్యక్తి ఎప్పుడు ఒంటరిగా దొరుకుతాడో అని ఎదురు చూస్తు ఉండేవాడు అని, అయితే నిన్న అర్ధ రాత్రి 12 గంటల సమయంలో పల్లెపు నర్సయ్య ఒంటరిగా అమ్మక్కపేట్ గ్రామ బస్ స్టాండ్ దగ్గర కనిపించడంతో ఎప్పటి నుండో అవకాశం కోసం ఎదురుచూస్తున్న నిందితుడు ఇస్లావాత్ నగేష్ ఒక పథకం ప్రకారంగా తన దగ్గర ఉన్న ఇనుప రాడు తో వెనుక నుండి వెళ్లి నర్సయ్య యొక్క తలపై మరియు దవడ పై బలంగా కొట్టడంతో నరసయ్య యొక్క దవడ విరిగింది అని, అతడి తలకి బలమైన రక్త గాయాలు అయినాయి అని, నర్సయ్య ను చికిత్స నిమితం నిజామాబాదు లోని మనోరమ ప్రైవేటు హాస్పిటల్ కి తరలించినారని, ఇప్పుడు నర్సయ్య పరిస్థితి విషమంగా ఉన్నదీ అని పిర్యదురాలు తన యొక్క పిర్యాదు లో పేర్కొనగా, పిర్యదురాలు ఇచిన పిర్యాదు మేరకు ఎస్సై ఉమా సాగర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిమితం సంఘటన స్థలంను సందర్శించడం జరిగింది.



శ్రీ గణనాథుని నవరాత్రుల ముగింపు రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో 'లడ్డు వేలం' లో పాల్గొని లడ్డును కైవసం చేసుకున్న 'చిన్నపరెడ్డి నరసింహులు'. 1,25,500 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. గణపతి లడ్డును వేలంలో ఆయన పొందడం ఇది రెండవసారి. (ప్రజామంటలు)

## వరల్డ్ కప్ జట్టులోకి అశ్విన్



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ కు వన్డే ప్రపంచకప్-2023లో ఆడే ఛాన్స్ కనిపిస్తుంది. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గాయపడటంతో అశ్విన్ జట్టులోకి వచ్చే మార్గం సుగమమయ్యే అవకాశం ఉంది. టీమిండియా సారథి రోహిత్ శర్మ ఇందుకు సంబంధించి సంకేతాలు ఇచ్చాడు.. కాగా, ఆసియా వన్డే కప్-2023లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా అక్షర్ పటేల్ గాయపడి ఇంకా కోలుకోలేదు. ఈ క్రమంలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు అతడు దూరంగా ఉన్నాడు. తొలి రెండు మ్యాచ్‌లు ఆడకపోయినప్పటికీ.. రాజ్‌కోట్ వన్డేకు అందుబాటులోకి వస్తాడనుకుంటే గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇక, వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్ కి మరో ఎనిమిది రోజులు మాత్రమే టైం ఉంది. ఈ నేపథ్యంలో అక్షర్ పటేల్ గనుక కోలుకోకపోతే రవిచంద్రన్ అశ్విన్ ప్రపంచకప్ టీమ్ లోకి ఎంట్రీ ఇవ్వడం గ్యారెంటీ!.. అయితే, సుదీర్ఘ కాలం తర్వాత ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌తో అశ్విన్ పునరాగమనం చేశాడు. రెండు మ్యాచ్‌లలో కలిపి 4 వికెట్లు తీసుకున్నాడు. వన్డేల్లోనూ సత్తా చాటగలనని అతడూ నిరూపించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆసీస్‌తో నామమాత్రపు మూడో వన్డేకు ముందు మీడియాతో మాట్లాడిన కెప్టెన్ రోహిత్ శర్మకు అశ్విన్ గురించి ఓ ప్రశ్న ఎదురైంది.. ఇందుకు సమాధానంగా.. అతడు క్లాస్ బౌలర్. ఒత్తిడిని అధిగమించి ఎలా ఆడాలో తెలిసిన అనుభవజ్ఞుడు.. గతేడాది కాలంగా వన్డేలు ఆడనప్పటికీ గత రెండు మ్యాచ్‌లతో తన బౌలింగ్ స్థాయి ఏమిటో చాటి చెప్పాడు అంటూ పేర్కొన్నాడు.. అతడి బౌలింగ్‌లో వైవిధ్యం ఉంటుంది అని రోహిత్ శర్మ వెల్లడించాడు. అయితే, వన్డే ప్రపంచకప్ కు ముందు మాకు అన్నీ సానుకూలాంశాలే కనపడుతున్నాయని రోహిత్ శర్మ అన్నారు. మా బ్యాకప్ ప్లేయర్లందరూ రెడీగా ఉండటం హ్యాపీగా ఉంది అని రోహిత్ సమాధానమిచ్చాడు. కాగా సెప్టెంబరు 28 వరకు ప్రపంచకప్ టీమ్ లో మార్పులకు ఛాన్స్ ఉన్న నేపథ్యంలో రోహిత్ మాటల్ని బట్టి అశ్విన్ వరల్డ్ కప్ ఆడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు.. అక్షర్ పటేల్ ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్నాడు. ఇక అక్టోబరు 5 నుంచి ఐసీసీ టోర్నమెంట్ ప్రారంభం కానుండగా.. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడుతుంది.

భారత్ ఖాతాలో మరో రజతం

## 16కు చేరిన మొత్తం పతకాల సంఖ్య!



హాంగ్‌జౌలో జరుగుతున్న ఆసియా క్రీడలు 2023లో భారత్ పతకాల వేట కొనసాగుతోంది. బుధవారం భారత్ ఖాతాలో మరో పతకం చేరింది. 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగం (3 పొజిషన్స్)లో భారత మహిళా జట్టు రజతం (సిల్వర్ మెడల్) సాధించింది. భారత షూటింగ్ త్రయం సిఫ్ట్‌కౌర్ సమ్రా, మనిని కౌశిక్, ఆషి చోక్సీ అద్భుత ప్రదర్శనతో భారత్‌కు రజతం దక్కింది. అదే సమయంలో మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 స్థానాల అర్హతలో సిఫ్ట్‌కౌర్ రెండవ స్థానంలో, చోక్సీ ఆరో స్థానంలో నిలిచారు. బుధవారం జరిగిన 50 మీటర్ల రైఫిల్ విభాగంలో చైనా జట్టు స్వర్ణ పతకం సాధించింది. చైనా 1773 పాయింట్లు సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. చైనా కంటే 9 పాయింట్లు వెనుకబడిన భారత జట్టు 1764 స్కోరుతో రజతం సాధించింది. రిపబ్లిక్ ఆఫ్ కొరియా 1756 స్కోరు సాధించి.. మూడో స్థానములో నిలిచి కాంస్యంతో సరిపెట్టుకుంది. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. 25 మీటర్ల పిస్టల్ టీమ్ గోల్డ్ మెడల్ సాధించింది. భారత షూటర్లు మనూ బాకర్, రిథం సంగ్వాన్, ఇషా సింగ్ భారత్ ఖాతాలో పసిడి చేర్చారు. నాలుగో రోజు పతకాలు కలుపుకుని భారత్ పతకాల సంఖ్య 16కు చేరింది. భారత క్రీడాకారులు ఇప్పటివరకు నాలుగు స్వర్ణాలు, ఐదు రజతాలు, ఏడు కాంస్యాలు సాధించారు.

## కెప్టెన్సీ నుంచి తప్పుకుంటా..!!

అక్టోబర్ 5 నుంచి భారత్ వేదికగా వన్డే వరల్డ్‌కప్ జరగనున్న సంగతి తెలిసిందే. ఇక మెగా టోర్నీ అంటే చివరి బంతి వరకు హైడ్రామా కొనసాగడం సహజమే. అయితే అసలు టోర్నీ ప్రారంభంకాక ముందే బంగ్లాదేశ్ క్రికెట్‌లో హైడ్రామా నెలకొంది. వరల్డ్ కప్ కోసం బంగ్లాదేశ్ తమ 15 మందితో కూడిన జట్టును మంగళవారం ప్రకటించింది. అయితే ఈ జట్టులో మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బల్‌కి అవకాశం లభించలేదు. రిటైర్ అయిన ఆటగాడిని మళ్లీ ఆటలోకి రావాలని కోరిన బంగ్లాదేశ్.. మెగా టోర్నీకి ఎంపిక చేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీనిపై బంగ్లాదేశ్ స్థానిక మీడియా ప్రకారం వరల్డ్ కప్ టోర్నీ ఆడే బంగ్లా జట్టులో మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బల్ ఉంటే తాను కెప్టెన్సీ బాధ్యతల నుంచి, అలాగే టీమ్ నుంచి తప్పుకుంటానంటూ షకిబ్ అల్ హాసన్ బెదిరించాడు. ఈ కారణంగానే తమీమ్‌ని టోర్నీకి దూరం పెట్టారని తెలుస్తోంది. నివేదిక ప్రకారం అసలు విషయం ఏమిటంటే.. తమీమ్ ఇక్బాల్ పూర్తిగా ఫిట్‌గా లేడు. దీంతో ప్రపంచ కప్ టోర్నీ మొత్తం ఆడలేనని, 5 మ్యాచ్‌లు మాత్రమే ఆడగలనని బోర్డ్‌కి తెలిపాడు. కానీ తమీమ్ అభ్యర్థనతో ఏకీభవించని షకిబ్ అల్ హాసన్.. పూర్తిగా ఫిట్‌నెస్ లేని ఆటగాడిని ఎంపిక చేస్తే కెప్టెన్సీ నుంచి, జట్టు నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశాడు. కెప్టెన్ నిర్ణయం స్పష్టంకావడంతో చేసేది లేక బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ జట్టు నుంచి తమీమ్‌ని పక్కన పెట్టింది. ఇక వరల్డ్ కప్ కోసం ఎంపిక అయిన 15 మంది బంగ్లా జట్టును షకిబ్ అల్ హాసన్ నడిపిస్తుండగా.. నజ్ముల్ హుసేన్ షాంటో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. వరల్డ్ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు: షకీబ్ అల్ హాసన్ (కెప్టెన్), ముష్ఫికర్ రహీమ్, లిటన్ దాస్, నజ్ముల్ హొసేన్ షాంటో, మెహిదీ హసన్ మీరజ్, తౌహిద్ హ్రిదోయ్,తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, షోరీఫుల్ ఇస్లాం, హాసన్ మహ్మూద్, నసుమ్ అహ్మద్, మెహిదీ హాసన్, తంజిమ్ షకీబ్, తంజిద్ తమీమ్, మహ్మదుల్లా రియాద్

## ఆస్ట్రేలియా ఆటగాడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం

ఆస్ట్రేలియా జట్టు తరపున అంతర్జాతీయ స్థాయిలో ఆడిన తస్మానియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మాథ్యూ వేడ్ క్రికెట్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు నిషేధానికి గురయ్యాడు. సెప్టెంబరు 25, సోమవారం కోపంతో మ్యాచ్‌లో వేడ్ పిచ్‌పై అతని బ్యాట్‌ను బలంగా కొట్టాడు. దీని కారణంగా అతను ఇప్పుడు రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో దేశీయ టోర్నమెంట్ మార్ష్ కప్ జరుగుతోంది. ఈ టోర్నీలో భాగంగా గత సోమవారం మెల్‌బోర్న్‌లో తస్మానియా, విక్టోరియా మధ్య రెండో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో విక్టోరియా 31 బంతులు మిగిలి ఉండగానే 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్మానియా తరపున మాథ్యూ వేడ్ 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను 51 బంతుల్లో 49.01 స్ట్రైక్ రేట్‌తో 25 పరుగులు చేశాడు. ఇందులో కేవలం రెండు ఫోర్లు మాత్రమే ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ సమయంలో ఆస్ట్రేలియన్ ఆటగాడు చాలా డాట్ బాల్స్ ఆడాడు. ఈ సమయంలో ఒక డాట్ బాల్ తర్వాత, అతను కోపంతో పిచ్‌పై తన బ్యాట్‌ను బలంగా కొట్టాడు. మాథ్యూ వేడ్ ఈ చర్య క్రికెట్ ఆస్ట్రేలియా కోడ్ ఆర్టికల్ 2.5 ఉల్లంఘనగా మారింది.



ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించిన తొలితరం ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్ లో వారి విగ్రహానికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com